రామచంద్రయ్యను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ వివిఎస్ అమీర్‌బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ లు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచక పరిపాలన చూసి సొంత పార్టీ వాళ్లే పార్టీ వీడి బయటకి వస్తున్నారని తెలిపారు. ప్రజలకు మంచి పరిపాలన అందించవలసిన ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చినప్పటినుండి ప్రజలపై పెను భారం వేయడం ఎంతోమంది పెన్షన్లు తొలగించడం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వంటివి ఆయనపై వ్యతిరేకత రోజురోజుకు పెరిగిందని తెలిపారు. ఇలాగే కొనసాగితే త్వరలో పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకొండ మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, నాజర్ అలీ, ఇమ్రాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 6, జనవరి 2024 | 8 పేజీలు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, డిఆర్డిఏపిడి సత్యనారాయణ, జిఎస్ డబ్ల్యు ఎస్ ఏఓ మనోహర్ రాజు, డ్వామా పిడి మద్దిలేటి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మాట్లాడుతూ....జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారందరికీ నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో 15,802 మంది లబ్ధిదారులకు గాను రూ.615.93 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా26 మంది లబ్ధిదారులకు 6.24 లక్షలు, వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 190 మందికి 28.50 లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 470 మందికి 47.00 లక్షలు, జగనన్న అమ్మఒడి ద్వారా 2480 మందికి 352.99 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర ద్వారా 155 మందికి 22.30 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా 62 మందికి 53.90 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం ద్వారా 58 మందికి 8.70 లక్షలు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో రైస్ కార్స్479 మందికి, ఆరోగ్యశ్రీ కార్డులు 2149 మందికి, హౌస్ సైట్ పట్టాలు 2923 మందికి, పెన్షన్ కార్డులు 3210 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన 15,802 మందికి రు.615.93 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : జేసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చే లక్ష్యంతో.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని.. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి... అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ విసి ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జేసీ గణేష్ కుమార్ తోపాటు పలు సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేక పోయిన వివిధ పథకాలకు చెందిన 3,621 మంది లబ్దిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.5,34,89,971 లకు సంబంధించిన మెగా చెక్కును.. జేసీ గణేష్ కుమార్ అధికారులతో కలిసి అందజేశారు. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వారా.. లబ్ది చేకూరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, ఆనంద్ నాయక్, సంబందిత సంక్షేమ శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు హాజరయ్యారు.

ప్రజాక్షేత్రంలో ఉందాం !

ఏమరపాటు వద్దు- జాగురూకత తప్పనిసరి

శ్రేణులకు 'భూపేష్' సూచనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ శ్రేణులు జాగురూకతతో వ్యవహరించడం ద్వారా పార్టీ విజయానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజ కవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల మధ్య వారితో మమేకమై ఉండాల్సిన అవసరం ఉందని, పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివ రించడం ద్వారా వారిలో భరోసా కల్పించాలని భూపేష్ నొక్కివొక్కానించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను చాటిచెప్పడంతో పాటు వైసీపీ ప్రజాప్రతినిధుల అక్రమార్జన పర్వాలను కూడా విశదీకరించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ప్రజలను చైతన్యపరచి తెలుగుదేశం ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమం చేయాల్సిన గురుతర బాధ్యత శ్రేణులపైనే ఉందని భూపేష్ అభిప్రాయ పడ్డారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలలో ఏమరపాటు తగదని వ్యూహాత్మ కంగా అడుగులు వేయడం ద్వారా ఓట్లను సాధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సంక్రాంతి పర్వదినం పిదప భారీగా చేరికలు ఉంటాయని కొత్తవారితో సమన్వయం చేసుకొని ముందుకు వెళదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చదిపిరాళ్ల జయరామిరెడ్డి కూడా ఉన్నారు.

ప్రభుత్వ తాటాకు చెప్పుళ్లకు భయపడేది లేదు

విశాలాంధ్ర -సుండుపల్లె : సమస్యలు పరిష్కరించాలని గత 25 రోజులుగా వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం తీరు భయపెట్టే ధోరణిగా ఉందని అదరం బెదరం తాటాకు చెప్పళ్లకు భయపడమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సుండుపల్లెలో అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడిలు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 25 రోజులుగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదన్నారు.ఈ ప్రభుత్వం పనితీరు దున్నపోతుపై వర్షం కురిసినట్లుగా మారిందన్నారు.అంగన్వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్ లో ఉన్న టిఏ,డిఏ లతో పాటు సెంటర్ల అద్దెలు,కూరగాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని,గ్రాట్యుటీ అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని,పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అర్హత గల ఆయాలకు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని,10 సంవత్సరాలకు పైగా సర్వీసు పూర్తి చేసుకున్న వర్కర్లకు డిపార్ట్మెంటల్ పరంగా సూపర్ వైజర్లుగా పదోన్నతి కల్పించాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టిన సందర్భంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతల వినతి మేరకు తమ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన వెంటనే అంగన్వాడి వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతం పెంచుతామని చెప్పిన మాట మేరకు జీతాలు పెంచాలన్నారు. అంతేగాక న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఒకవైపు అంగన్వాడి వర్కర్లు సమ్మె చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అలా చేయకుండా గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ద్వారా దౌర్జన్యంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టి చిన్నపిల్లల వస్తువులతో ఆటలాడుకోవడం అంగన్వాడి వర్కర్లను అవమానపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి వర్కర్లు కోరుతున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించకపోతే సమ్మెను ఆపే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు సుజాత, రజిని, రామతులసమ్మ, లోకేశ్వరి, విజయ, సంధ్య, రేణుక, అనురాధ, రమణకుమారి, తులసి, విజయకుమారి, స్వర్ణకుమారి, పద్మావతమ్మ, సుజాత, భారతి పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కడప రూరల్ : నేడు ఎర్రగుంట్లలో జరుగు ఏపీ రైతు సంఘం 18వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక రూకవారిపల్లిలో జరిగిన ఏపీ రైతు సంఘం సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యవర్గ అధ్యక్షుడు టి.మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులను రుణ విమోచన చేయాలని, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలు పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాలు సాగునీరు అందించాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90% రాయితీతో, నకిలీ, కల్తీ విత్తనాలు ఎరువులు పురుగు మందులు అరికట్టాలని, కడపను కరువు జాబితాలో చేర్చి సహాయక చర్యలు చేపట్టాలని భవిష్యత్తు ఉద్యమానికి రూపకల్పన చేసే దశగా జరుగుతున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం నాయకులు కొండయ్య, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూములు ఇవ్వక పోతే నిరాహార దీక్షలు చేపడతాం : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : చిట్వేల్ మండలం పోలోపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని హరిజనులకు, అరుంధతివాడ వాసులకు ప్రభుత్వ బంజరు భూములు ఇవ్వాలని లేని పక్షంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపడతామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేల్ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ తహశీల్దార్ శిరీషకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మాలేమార్పురం 2441 సర్వే నెంబర్లో 34 ఏకరాలు ప్రభుత్వ బంజరు భూములు ఉన్నాయి,అ భూములను 8వ విడత అసైన్మెంట్ కమిటీ సమావేశంలో దళితులకు ఇవ్వాలని పేర్కొన్నారు. కూలీ, నాలీ చేసుకుని జీవనం సాగిస్తున్న నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. దళితులకు భూములు ఇవ్వని పక్షంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ అద్వర్యంలో రిలేనిరాహారదీక్షలు చేపడతామన్నారు. దళితులకు ప్రభుత్వ బంజరు భూములు ఇవ్వాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకుపోయామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, కె.పెంచలయ్య, ఎ.రామచంద్రయ్య, వై.పెంచలయ్య, సుబ్రమణ్యం, కె.చంగల్ రాయుడు, ఎం.నరేష్, రాధిక్ తదితరులు తహశీల్దార్కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- బద్వేల్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం తెలియజేశార.ు ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించిన జి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పలికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాలు వర్తింపజేయాలని అడగడమే నేరమా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఈపీఎఫ్ ఈఎస్ఐ ల సమస్యలను పరిష్కరించి ప్రతి నెల వారి అకౌంట్లో జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవి రమణ రావు,దేవా వెంకటరెడ్డి నరసయ్య నరసింహులు వెంకటేశు నాగేంద్రబాబు పుల్లమ్మ స్లివమ్మ అమృతయ్య వెంకటరమణ వైవి రమణ పెంచలయ్య పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అట్లూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధా అన్నారు. పెన్షన్ల పెంపు ఉత్సవాల్లో భాగంగా అట్లూరు ఎంపీడీవో కార్యాలయం స్త్రీ శక్తి భవనం నందు పెంచిన పెన్షన్లు కార్యక్రమంఎంపీపీ రమాదేవి సర్పంచ్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పెన్షన్ కానుక మూడు వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అవ్వ తాతలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక ఆసరాగా నిలుస్తుంది అన్నారు. 3000 రూపాయల పెన్షన్ అందించడం దేశచరిత్రలో ఒక జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెంచిన మూడువేల రూపాయలు పెన్షన్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ ,ఏవో బాబు, మండల కన్వీనర్ ముడమాల .ప్రభాకర్ రెడ్డి, ఎంపీ పీఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, పొన్నవోలు. బ్రహ్మానంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి అందురి. రామకృష్ణారెడ్డి వరికుంట సర్పంచ్ రమణ, కామసముద్రం సర్పంచ్ ఆర్ వెంకటసుబ్బారెడ్డి, పొత్త పి.నరసింహ, పొత్తపి. పెంచలయ్య, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉత్పత్తి, సుబ్బారెడ్డి, పాత అట్లూరు.ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం అప్పాయింట్మెంట్ కోసం అవినాష్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ కోసం కడప ఎంపీ అవినాష్ రెడ్డికి గ్రామీణ వైద్యులు వినతి పత్రం అందజేశారు. ఆ మేరకు పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రంగయ్య (ప్రొద్దుటూరు), దువ్వూరు మండల ప్రెసిడెంట్ అమీర్ భాషలు అవినాష్ రెడ్డిని కలుసుకొని ముఖ్యమంత్రి జగన్ తో సమస్యలు వివరించేందుకు అపాయింట్మెంట్ కావాలని వారు అవినాష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్. ఎం.పి, పి.ఎం.పి లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. ఏళ్ల తరబడి గ్రామీణ, పట్టణాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న తమకు గుర్తింపు కార్డులు లేని కారణంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. తమ సమస్యల పట్ల సీఎం జగన్ సానుకూలంగా స్పందిస్తారన్న ఆశ ఉందన్నా రు. గతం ఎలా ఉన్నా భవిష్యత్తులో తమ ఉనికిని కాపాడు కావాలంటే గుర్తింపు కార్డులు తప్పనిసరి అన్నారు. జగన్ ద్వారానే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం మాకు ఉంది అన్నారు. అందుకే ముఖ్య మంత్రి అపాయింట్మెంట్ కోరమన్నారు. అపాయిం ట్మెంట్ రాగానే దీర్ఘకాలికం గా అపరిష్కృతంగా ఉన్న సమ స్యలను ముఖ్య మంత్రికి వివరిస్తామన్నారు. అపా యింట్మెంట్ కోసం విన్నవించుకున్న మా విన్నపానికి ఎంపీ అవినాష్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు.

నాసిరకంగా డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి యందు ఆర్ అండ్ బి పరిధిలో దాదాపు 45 కోట్లతో చేపడుతున్న డ్రైనేజీ, సీసీరోడ్ల యందు నాణ్యత కొరవడిందని, ముఖ్యంగా క్యూరింగ్ (వాటర్) చేయకపోవడంతో డ్రైనేజీ ,రోడ్లు ఎక్కువ కాలము ఉండక దెబ్బతినే ప్రమాదం ఉందని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ కడప పార్లమెంటు మైనార్టీ కార్యదర్శి అల్లా బకష్, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ ఇలియాస్ మైనార్టీ నాయకులు హబీబ్, వల్లి సాహెబ్ వారు తెలిపారు .ఒక ప్రణాళిక బద్ధకంగా కాకుండా తొందర తొందరగా క్యూరింగ్ చేయకపోవడం, కలవర్టులు ఉన్నచోట తొందరగా పనిచేయక పోవడం, తగినంత మంది పనివాళ్ళు లేక ఇప్పటికి పులివెందుల రోడ్డులో రోడ్లు వేస్తున్నారు .ఈ రోడ్డు డ్రైనేజీ ఇంకా రెండు నెలలైనా పూర్తికాదు. ఇక గండి -కడప రోడ్ల పరిస్థితి ఇంకా ఎన్ని నెలలు పడుతుందో తెలియని పరిస్థితి ఉంద న్నారు. ఈ లోపు ఎన్నికల 'నోటిఫికేషన్' వస్తే నిధుల పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. కాంట్రాక్టర్ తొందరగా అదనపు వర్కర్లతో పనులను నాణ్యతగా చేసి, ఇక్కడ ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. లేకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. ముఖ్యంగా వేంపల్లి యందు త్రాగునీటి పైపులను వేసి దాదాపు 40 సంవత్సరాలు అవుతున్నది. పైపులైను పనులు చేయకుండా డ్రైనేజీ నిర్మించడం చాలా విడ్డూరం. ఇప్పటికైనా అధికారులు పనులను నాణ్యతతో చేయించవలసినదిగా ప్రజలు కోరుచున్నట్లు వారు పేర్కొన్నారు.

టిడిపిలోకి 50 కుటుంబాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 23 వ డివిజన్ నగరాజుపేట లో తెలుగుదేశం పార్టీ లో కి 50 కుటుంబాలు మరియు యువత భారీగా చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కడప టీడీపీ ఇంఛార్జి రెడ్డెప్పగారి మాదవి రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ప్రభు త్వంతో ప్రజలు విసుగుచేంది తెలుగుదేశం పార్టీకి ఆదరణ చూపుతున్నారని అన్నారు. ఎప్పుడు ఎన్నిక లు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి బొమ్మిసెటీ చంద్ర, దండు అనిల్, గౌస్, షారూక్, సయీద్, శర్వంత్ రెడీ, సాయి, హేమంత్, యేశ్వంత్, మౌల, హాబీబ్, మరియు మహిళలు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

గిరిజనులకు తాగునీటి సౌకర్యం కల్పించాలి :జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాటు మీదపాలెం (ఎస్టీ కాలనీ)లో గిరిజన మహిళలు గత రెండు నెలలుగా తాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్న అదికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ, పంచాయితీ సెక్రటరీ గానీ పట్టించుకోలేదని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల కిషోర్ కుమార్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి గిరిజనులు తాగునీటికి పడుతున్న ఇబ్బందులు గుర్తించారు. ఈ సంధర్బంగా కిషోర్ మాట్లాడుతూ అదికారు లు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ సెక్రటరీ స్పందించి వెంటనే పాటుమీదపాలెం గిరిజనుల కు తాగునీటి సమస్య పరిష్కారించాల న్నారు. గిరిజనుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. లేని పక్షంలో జనసేనపార్టీ గిరిజనులకు అండగా నిలబడి నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు బంగారు పతకాలు

విశాలాంధ్ర-రామాపురం : రంగోత్సవంలో భాగంగా బాంబేలో సెప్టెంబర్ 23న జరిగిన నేషనల్ డ్రాయింగ్ కింద అన్నమయ్య జిల్లా. రామాపురం మండలం. డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ డ్రాయింగ్ క్యామిటేషన్కు తమ పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 20 మంది విద్యార్థులు మాత్రమే పథకాలు అందుకున్నారన్నారు. ఈ పథకాలతో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశాం న్నారు. గురుకుల పాఠశాల సిబ్బంది కి విద్యార్థులకు. హార్ట్ మాస్టర్ ఆనంద రాజుకు ఆయన అభినందనలు తెలియజేశారు.

ఆకర్షణీయంగా 'విద్యార్థి విభాగం' క్యాలెండర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షనీయంగా, చూడముచ్చటగా ఉందని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముద్రణలో నూతన ఒరవడి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్, జిల్లా అధ్యక్షులు పసుపులేటి గురుసాయిదత్త, ఉపాధ్యక్షులు బోరెడ్డి శ్రీకాంత్రెడ్డి కార్యదర్శులు జయశంకర్, అబ్దుల్ఖాదర్, కె.రుద్రసేనా రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన కళాశాల అసోసియేషన్ డీన్ టి సుశీల పేర్కొన్నారు స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ఆమెతో పాటు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఎం.వి.ఎస్. నాయుడులు అతిథులుగా విచ్చేశారు. సుశీలమాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలన్నారు. నాయుడు మాట్లాడుతూ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలికి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మొదటి సంవత్సర విద్యార్థులు వేదిక మీద నుంచి ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వితీయ సంవత్సర విద్యార్థులు, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, నజ్మా, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికి టిడిపి ..బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర -సుండుపల్లె: అన్నమయ్య జిల్లా సుండుపల్లె టిడిపి వస్తే సంక్షేమ పథకాలు రావు అని వైకాపా చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. సుండుపల్లిలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుండుపల్లి లోని కృష్ణానగర్, ఆనంద్ నగర్ లలో ఇంటింటికి టిడిపి కార్యకర్తలు వెళ్లి పని చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పార్టీ కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఆయన మాట్లాడారు. టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పతో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పనిచేస్తున్న వారిని అభినందించారు. వైకాపా నాయకులకు కుట్రలను టిడిపి నాయకులు ప్రజల దగ్గరికి వెళ్లి తిప్పి కొట్టాలన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తూనే మరోపక్క రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడపగల శక్తి చంద్రబాబు నాయుడుకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, ప్రసాద్ రాజు, మైనార్టీ నాయకులు రియాజ్, ఎల్వి రమణ మాలేపాటి సురేష్ నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఇటీవల వైసిపి నుండి టిడిపి పార్టీలోకి చేరిన మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ సి.రామ చంద్రయ్యను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ట్రాన్స్‌ఫార్మర్ శీను, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, పెన్నా పేరూరు సర్పంచ్ బి. లక్ష్మీ నరసయ్య రామచంద్రయ్యను కలిసి దుశ్శాలువతో సన్మానించి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, రవిశంకర్, ఎల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

అంగన్వాడి, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పట్టని జగన్: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 6 వ డివిజన్, అశోక్ నగర్ లో కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో, డివిజన్ ఇంచార్జ్ కిరణ్, ఆ పార్టీ నాయకులు శుక్రవారం పెద్ద ఎత్తున బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి పారిశుద్ధ్య కార్మికురాలిని పలకరించి, పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీలు సమస్యల పరిష్కారం కోసం, చంటి బిడ్డలతో రోడ్లపై సమ్మె చేస్తున్న జగన్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తుందని సమస్యలు పరిష్కరింపబడతాయని ఆయన అన్నారు. కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. టిడిపి అధికారంలోకి రాగానే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు తున్న, అందరికీ అమ్మ ఒడి క్రింద ఏడాదికి రూ, 15000, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ, 1500, గ్యాస్ సిలిండర్లు మూడు ఉచితంగా అందించడంతో పాటు, నిరుద్యోగులకు నెలకు రూ, 3000. ప్రతి ఏడు రైతును ఆదుకునే విధంగా రూ, 20 వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుం దని, ఆమె స్థానికులకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి, మేనిఫెస్టో లబ్ధిని విడమరిచి చెప్పారు. ముందుగా డివిజన్కు చేరుకున్న శ్రీనివాసరెడ్డి, మాధవిలకు స్థానికులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, పార్వతి, బిట్ట శ్రీధర్, శివ పలువురు మహిళలు పాల్గొన్నారు.

4వ నాబార్డ్ గ్రామీణ మేళా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గ్రామీణ ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మకాలు అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగవ నాబార్డ్ గ్రామీణ మేళా ను శుక్రవారం కడప నగరం కళాక్షేత్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె రాజేంద్ర కుమార్, డిసిసి బ్యాంక్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాజేష్ కశ్యప్, నాబార్డ్ జిఎం కె వి ఎస్ ప్రసాద్ లు హాజరై మాట్లాడుతూ ఉత్పత్తిదారుల నుండి నేరుగా అమ్మకాలు జరపడం చాలా మంచి శుభపరిణామ న్నారు. ఈ మేళ ఈ నెల 5వ తేదీ నుండి జనవరి 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. కడప నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కడప జిల్లాలో వివిధ జిల్లా లలో తయార య్యే అనేక హస్తకళ వస్తువు లు చేనేత వస్త్రములు స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేయబడిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శన ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నాబార్డ్ ఆధ్వర్యంలో జరుపబడుచున్నదని తెలిపారు. ఈ అపురూప హస్త కళావృత్తులను వీక్షించి కొని చేతివృత్తుల అభివృద్ధిని ప్రోత్సహించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో దాస్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఓబుల్ దాస్, పాల్గొన్నారు.

సబ్సిడీ గడ్డి గింజలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ప్రభుత్వం 100% సబ్సిడీ అందిస్తున్న గడ్డి గింజలను పాడి రైతులు సద్విని చేసుకోవాలని పశుసంవర్థక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ మాలకొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం పందిళ్లపల్లి పశువైద్యశాలలో పాడి రైతులకు సబ్సిడీ గడ్డి విత్తనాలను ఆయన పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ప్రభుత్వం తీస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పశువులకు ఉచితంగా గాలుకుంటూ సూదులు వేయించుకోవాలన్నారు పాడి రైతు పశువుల ఆరోగ్య కార్డులు పొంది పశువులు వివరాలు అందులో నమోదు చేసుకొని వాటికి సంబంధించిన విషయాలను పశు వైద్యశాల ను సంప్రదించి సేవలు ఉపయోగించుకోవాలన్నారు అలాగే ప్రభుత్వము రైతు ముంగట పశువులకు సూదులు ఉచిత మందులు తీసుకోవాలన్నారు. పశువు ఆరోగ్య కార్డు ద్వారా ప్రభుత్వ నుంచి వస్తున్న సబ్సిడీ విత్తనాలు పిండి తదితరులు వస్తువులను వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్ రవికుమార్ ,పశువైద్యాధికారి డాక్టర్ ఎం మహేష్ ,ఎల్ ఎస్ ప్రసన్న బాబు,పాల్గొన్నారు.

రాజంపేట వైసిపి అభ్యర్థిగా మేడాకు టికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో మరోసారి వైఎస్ ఆర్సిపి జెండా ఎగరవేయడానికి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న స్థానిక శాసనసభ్యుడు మేడా మల్లి కార్జున రెడ్డికే టికెట్ ఇవ్వాలని రాజంపేట ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడ సీఎంఓ కార్యాల యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రితో రాజంపేట నియోజకవర్గ పరిస్థితుల ను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పనిచేసి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు సంక్షేమ పథకాలను ఆయుధంగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందన్నారు. స్థానిక శాసనసభ్యుడు మేడా మల్లికార్జున రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నదే తమ ముందున్న లక్ష్యమన్నారు. వీరితో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడలపై సమీక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలపై శుక్రవారం మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సచివాలయాల స్థాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని మండల, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొను క్రీడాకారులను వారి సామర్థ్యాన్ని బట్టి ఎంపిక చేయాలని సూచించారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేశ్వరి, మాధవీలత, మంజుల, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దాశరథితో పాటు వినోద్‌రెడ్డి, సచివాలయాల అడ్మిన్‌లు పాల్గొన్నారు.

వేతనాల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) పనిచేసే ఉద్యోగుల వేతనాల చెల్లింపులో కొనసాగుతున్న జాప్యాన్ని నివారించాలని పలు యూనియన్లకు చెందిన ప్రతినిధులు పరిశ్రమ సీఈకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 5వ తేదీ గడుస్తున్నప్పటికీ డిసెంబర్ నెల వేతనం అందకపోవడం దారుణమన్నారు. ఉద్యోగుల పిల్లలు ఇతర ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న నేపథ్యంలో వారి ఖర్చుల నిమిత్తం కూడా డబ్బు పంపలేని పరిస్థితి ఉందని ఆ వినతిపత్రంలో గుర్తుచేశారు. వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాల కంతులు చెల్లించలేని పరిస్థితి ఉందని దీంతో అపరాధ రుసుం, వడ్డీలు చెల్లించలేని దుస్థితి ఉందని గుర్తుచేశారు. క్రెడిట్ స్కోర్ రేటింగ్ దెబ్బతిని భవిష్యత్‌లో బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండదని వివరించారు. వెంటనే వేతనాలు చెల్లించని పక్షంలో నేటి నుండి నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనియన్లకు చెందిన మహేశ్వర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, వెంకటస్వామి, రమణయ్య, శ్రీనివాసులుతో పాటు పలువురు ఉన్నారు.

అన్నదానం పుణ్యకార్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకలైన వారికి పిడికెడు అన్నం పెడితే దేవునికి దండం పెట్టినదాంతో సమానమని రిటైర్డు ఆర్టీసీ ఎంప్లాయ్ యాపరాల నరసింహులు అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం పంచాయతీలోని ముకుందాశ్రమం వద్ద వున్న శ్రీకాశినాయన అనాథ వృద్ధాశ్రమానికి కీ.శే. తన తల్లి అయిన యాపరాల నారాయణమ్మ జ్ఞాప కార్థం రూ.5వేలు నగదు, 8 బస్తాల మసూర బియ్యాన్ని విరాళంగా అందజేశారు. భవిష్యత్‌లో చాలా మంది ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని అప్పుడే వారికి అన్ని విధాలా వారికి వీరికి భగవంతుడు సాయం చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని 14గ్రామ పంచాయతీల వారీగా బ్రహ్మంగారి మఠం మండలా నికి ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లకు కోటి2.60లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసుందని, కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికమ ముందు ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా బ్రహ్మంగారి మఠం మండలానికి వివిధ రకాల అభివృద్ధి కొరకు 500కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెంచిన పెన్షన్ల పంపిణీలో భాగంగా మద్దిరెడ్డిపల్లె, కక్కయ్యనగర్ ఎస్సీ కాలనీలలో రూ.3వేలు పెన్షన్‌ను ఎమ్మెల్యే చేతలమీదుగా లబ్దిదారులకు అందచేశారు. . ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల అబివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, సర్పంచ్ రామయ్య, ఎంపీటీసీ సభ్యులు మనోహర్ ఆచారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ్యులు, నాయకులు పాలరామిరెడ్డి, యల్లటూరు శివారెడ్డి, రాజానాయుడు, జోగయ్య, బండిసుబ్బరాజు, సిద్ధారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్య మంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిశ్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి భార్య మౌనికారెడ్డి, అక్క హరితారెడ్డిలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా వారు కొత్తపల్లె పంచాయతీలోని పట్టాభిరామ కాంప్లెక్స్‌లో ప్రచారం నిర్వహించా రు. ఈ సంధర్భంగా చంద్రబాబు ప్రకటించిన మిని మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంచారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్స రాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తా మన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ మండికాంప్లెక్స్ సింగణమల బాబయ్య, ప్రెసిడెంట్ రోషన్, సెక్యూరిటరి రామకృష్ణారెడ్డి, ట్రెజరర్ రవిప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యూసబ్, హాజీవల్లి, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, బాగమ్మ, పట్నం మాబాష పాల్గొన్నారు.

అంధుల జీవితాలకు అభయహస్తం లూయీ బ్రెయిలీ

విశాలాంధ్ర-పులివెందుల: అంధుల జీవితా లకు అభయాసం మీ బ్రెయిలీ అని వైసిపి నేత వైయస్ మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. లిపి ప్రదాత బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ 1809లో ఫ్రాన్స్ దేశంలోని ప్యారిస్ సమీపంలో ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ , తనచిన్న వయసులోనే రెండుకళ్ళను కోల్పోయినప్పటికీ , తన అసాధారణ ప్రతిభాపాటవాలతో , నిరంతర కృషితో ఆరు చుక్కల స్పర్శతో కూడిన ప్రత్యేక లిపిని కనుగొని, తానుచీకటిలో ఉండికూడా తనతోటి అంధులకు వెలుగులు ప్రసాదించేందుకు, అహర్నిశలు కృషిచేసి, తాను క్రొవ్వొత్తిలా కరిగిపోతూ, చూపులేని వారికి వెలుగులు చూపారన్నారు. కోలా ప్రసాద్ ఆర్థిక సాయంతో సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 దివ్యాంగుల కుటుంబా లకు ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్, వైఎస్ఆర్సిపి నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, షకూర్, కోలా యువసేన సభ్యులు ఎల్ ప్రదీప్, తరుణ్, లాజరస్, సోను, ఎం ప్రదీప్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణతోనే ఆరోగ్య సంరక్షణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : దంత సంరక్షణతోనే ఆరోగ్య సంరక్షణ అని యోగి వేమన విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య వెంకటసుబ్బ య్య అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ 4,1 ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎస్.సునీత, డా. బి.గంగయ్య, కడపలోని రవి డెంటల్ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో "దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సూచనలు తప్పకుండా పాటించి దంత సమస్యల నుంచి దూరం కావాలని సూచించారు. ఆచార్య రఘునాథ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ కె పవన్ సంతోష్ మాట్లాడుతూ పళ్ళ మధ్యలో ఆహార పదార్థాలు ఉండిపోయిన సందర్భంలో టూత్ పిక్, పిన్నులు వినియోగించవద్దని, మందుల షాపుల్లో దొరికే ఫ్లాస్టింగ్ ఉపయోగించాలని సూచించారు. రవి డెంటల్ క్లినిక్ దంత వైద్య నిపుణులు డా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు నోటిలో వినియోగించడం ద్వారా క్యాన్సర్‌కు కారకాలని, దానివల్ల ఎదురయ్యే పర్యవసానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సహ ఆచార్యులు డా.సరిత, డా.కె.లలిత, డా.వి.లాజర్, ఆచార్యులు పద్మ, కాత్యాయిని, అనిత, డా.అను ప్రసన్న, డా.నరేష్, డా.రియాజ్, డా.ఎస్వీ కృష్ణారావు, డా.ఎస్వీ సుబ్బారెడ్డి, డా.అమృత్ ప్రసాద్, శ్రీధర్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్లు చారిత్రాత్మకం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచిన పింఛన్ లు చారిత్రాత్మకం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం పైన సమావేశాలులో జరిగిన వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛను సొమ్ము 3000 రూపాయలు పండుటాకులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరాతో పాటు అవసరాలలో అండదండగా నిలిచామన్నారు. మూడు వేల పింఛన్ తో మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. . అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి,వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి గునిశెట్టి రమేష్, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, జిల్లా కో ఆప్షన్ నెంబర్ అన్వర్ భాష, మైనార్టీ నాయకులు ముజీబ్, ఎంపిడిఓ జాషువా, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి, సర్పంచులు బుడిగి శివయ్య, నాయని హరికృష్ణారెడ్డి, కోటగుండ్ల గోపి,దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్,ఆనాల చంగల్ రెడ్డి మావిళ్ల సుబ్బయ్య, ఎంపీటీసీలు రౌఫ్, ఆంజనేయులు, మహేష్, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, భూంపల్లి నాగరాజ, కొర్లకుంట శంకర తదితరులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ సిలిండర్ అందజేసిన ఎంఎస్ఆర్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు సారథి స్టూడియో బజార్ నందు నివాసము ఉన్నటువంటి పట్నగాని తిరుమలమ్మ ఆరోగ్యం రిత్యా బాగోలేని విషయం ఆమె కుమారులు భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి ఆమెకు ఆక్సిజన్ సిలిండర్ అవసరమని తెలియజేయడంతో మాచనూరు సుబ్బరాయుడు ఆమెకు ఆక్సిజన్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగింది.

వరి పంట పరిశీలన

విశాలాంధ్ర-కడప : కడప మండలంలోని పాత కడప గ్రామంలో గ్రామం యందు వరి పంటను జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలైన డాక్టర్ జాన్సన్, డాక్టర్ సునీల్ పరిశీలించినారు. వారు మాట్లాడుతూ వరిలో ఎరువుల యాజమాన్యం పాటించాలని ఎకరాకు 40 కేజీల యూరియా మరియు 20 కేజీల పొటాష్ ఎరువులను పైపాటుగా నాటిన 20 -25 రోజుల మధ్యలో వేయాలని అదేవిధంగా 19:19:19 -10 గ్రాములు లీటరు నీటికీ కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సురేష్ కుమార్‌రెడ్డి, మెహరాజ్ పాల్గొన్నారు.

అనాథ అవ్వ అనంతలోకాలకు

విశాలాంధ్ర-పోరుమామిళ్ళ రూరల్ : గత ఆదివారం రంగసముద్రం సత్రం వద్ద కన్నకొడుకే తన తల్లిని వదిలివేస్తే వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, రామతులసిలు అక్కున చేర్చుకున్న విషయం విదితమే. కానీ ఆ అభాగ్యురాలైన అమ్మ శుక్రవారం కన్నుమూసింది. సేవాశ్రమం నిర్వాహకురా లు ముత్తుముల రామతులసి మాట్లాడుతూ రోడ్డు మీద దుర్భర జీవితం గడుపుతూ, ఒళ్ళంతా పురుగులు పారుడుతున్న ధనలక్ష్మి అనే అమ్మను ఆశ్రమానికి తీసుకువచ్చినప్పటి నుండి కేవలం నీళ్ళు తప్ప మరేమి తినలేని పరిస్థితి లో ఉందని తెలిపారు. బద్వేలు ఆర్‌డీఓ ఆకుల వెంకటరమణ ఆమె కుటుంబం కోసం ఆరా తీసిన ఎటువంటి సమాచారం దొరకలేదన్నారు. అనారోగ్యంతో మరణించిన ఆ అమ్మకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు దాదన రోశిరెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, సురసుర మనోజ్ కుమార్, సిద్దు శ్రీనివాసుల రెడ్డిలు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

ఘనంగా బాలోత్సవం కార్యక్రమం

విశాలాంధ్ర -కడప : శుక్రవారం నాడు కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మరియాపురం నందు కడప బాలోత్సవం ప్రధమ పిల్లల పండగ కార్యక్రమాన్ని బాలొస్తవం కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిపారు. కమిటీ అధ్యక్షులు జి. గోపాల్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పరిశ్రమల శాఖ మరియు ఉపాధ్యక్షులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ రాహుల్ మరియు కార్యదర్శి బి లక్ష్మీ రాజా ఉపాధ్యాయ నాయకులు వారి ఆధ్వర్యంలో మొదటి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నిమిడీ కృత సామర్థ్యాలను వెలికి తీయడానికి కడప బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా 43 రకాల యాక్టివిటీస్ తోటి అకాడమిక్ మరియు నాన్ అకాడెమీక్ ముఖ్యంగా జానపద నృత్యం ఏకపాత్రాభినయం లఘు నాటిక శాస్త్రీయ నృత్యం దేశభక్తి గీతాలాపన మరియు వ్యాసరచన పోటీలు లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసము మరియు కాంపిటీటివ్ స్పిరిట్ను కలిగించే రీతిలో ఈ కార్యక్రమానికి నాంది బలికామన్నారు అదేవిధంగా కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ కడప బాలోత్సవం వేదికగా విద్యార్థులకు నైతిక విలువలు మరియు క్రమశిక్షణ పెంచే దిశగా సమాజంలో ఉన్నత స్థానం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా బాలోత్సవం కార్యక్రమాన్ని రూపొందించామని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు గొప్ప స్థానంలో చేరుకోవడానికి మార్కులే ప్రామాణికం కాదు కృషి పట్టుదల తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఆసక్తి ఉన్న కోర్సులు ఎంపిక చేసుకొని ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం జ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరియు భక్తి భావాలు మిన్నగా ఉన్నప్పుడే నేటి విద్యార్థులు రేపటి భావితర పౌరులుగా మరియు సమాజ నిర్దేశకులుగా ఉన్నత స్థానంలో స్థిరపడతారని ఆయన తెలిపారు అదే విధంగా విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు మాటలలో మంచి నైపుణ్యం పొందాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ఉన్నత స్థానం కోసం ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అందుకు ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో బాల బాలికల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు అదే విధంగా విద్యార్థులకు తో పాటు మిగతా కో కర్యులర్ యాక్టివిటీస్ ఉండాలన్నారు.ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితర పౌరులు మరియు బాల బాలికలు చదువు పైన ఆసక్తి చూపాలని ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని ఉన్నత లక్ష్యం తోటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు కడప బాలోత్సవం కార్యక్రమాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు బాల ఎల్లారెడ్డి, నాగ మునిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడికోట ద్వారకనాథ్ రెడ్డికి అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-రామాపురం: బుధవారం అమరావతిలోని తెలుగు దేశం కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి శుక్రవారం ఉదయం రామా పురం మండలములోని తన స్వగృహం చేరుకున్నారు. ఈ సంద ర్భంగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ద్వారకనాథ్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా ఆయనను కలిసి స్వాగతం పలికి, అభినందనలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రవీంద్ర బాబు, మాజీ జెడ్పీటీసీ నాగ సుబ్బారెడ్డి. అనుంపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, గాలివీడు మండల మాజీ ఎంపీపీ ప్రభాకర్ నాయుడు, రామా పురం మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం భూషణ్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి,అయోధ్యపురం పవన్ కుమార్ రెడ్డి,రేకం ఆంజనేయులు, రెకం రాజశేఖర్, రేఖాం శివయ్య, లోకేష్, ధర్మయ్య, చాన్ భాష, ముప్పాల వెంకటరామ రాజు. శంకరయ్య, బండారు సాయి. ప్రసాద్,మద్దిరేవుల బాబురెడ్డి, కాంట్రాక్టర్ రాజు, చంచర్ల ఆంజనేయులు,మాజీ సర్పంచ్ జయరాజు, సంబేపల్లె గోవర్ధన్ రెడ్డి,సైదియ హాల్ షేక్ నియాజ్ తదితరులు పాల్గొన్నారు.

17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

విశాలాంధ్ర- మదనపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 17 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. శుక్రవారం మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో 17 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసి వారికి వైద్యుల సలహాలు, సూచనలు అందించి అవసరమైన మందుల ఇచ్చి వారి ని వారి ఇండ్లకు పంపడం జరిగిందన్నారు. ముఖ్యం గా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపు మంద గించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి లయన్స్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. ఇందుకోసం మదనపల్లె లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా కంటి పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేసి కంటి లో శుక్లము ఉన్న వారిని గుర్తించడం జరుగుతుంది అని చెప్పారు. అలా గుర్తించిన వారికి మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి కంటి వెలుగును ప్రసాదించడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంజెఫ్, వీఆర్వో లయన్ గౌతమ్ రెడ్డి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎస్టీయు నాయకులు

విశాలాంధ్ర – యర్రగుంట్ల : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) ఆవిర్భ వించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జనవరి 12, 13 తేదీలలో కర్నూలులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ప్రాంగణంలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించు కుంటున్నామని సంఘం ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభరాజు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, కేవీ కృష్ణారెడ్డి, కరుణాకర్, నాగప్రతాప్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, చంద్రమోహన్‌బాబు, గోపాల్‌రెడ్డి, ధనరాజ్, లక్ష్మీ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: పత్తి రైతులను ఆదుకో వాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరు తోంది. పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వి కొత్తపల్లి గ్రామంలో సాగవుతున్న పత్తి పంటను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి పరిశీలించారు. సాగుకు వెచ్చించిన పెట్టుబడి తదితర వివరాలను సాగు రైతు ఈశ్వర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దఫా పత్తి సాగుకు ప్రకృతి అనుకూలించలేదన్నారు. పైరు మధ్య స్థితికి చేరుకోగానే వర్ష భావ పరిస్థితులకు తోడు తెగుళ్లు వెంటాడాయన్నారు. దీంతో పత్తి రైతుకు దిగుబడి గణనీయంగా తగ్గిందన్నారు. ఈ విషయాన్ని తాము కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే రెండు నెలలు ఓపిక పడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయ న్నారు. ఏది ఏమైనా పత్తి రైతుకు న్యాయం జరిగే వరకూ తాను పోరాటం చేస్తానని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు.

షర్మిలమ్మ రాకను స్వాగతిస్తున్నాం: వైయస్సార్ తెలంగాణ అధ్యక్షురాలు షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి తాము మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నా మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి తుపాకుల నూర్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్ రెడ్డి, కిసాన్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వెంగళరెడ్డి, సింహాద్రిపురం మండల నాయకుడు శివ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షర్మిలమ్మను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్న తర్వాత తాము కూడా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. అధిష్టానం ఆదేశాలు పాటించడమే మా కర్తవ్యం అన్నారు. అలాగే పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి వంటి దిగ్గజాలు ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో కృషి చేస్తామన్నారు. కావున దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు.

సంక్షేమ సారథి జగనన్నకు మళ్లీ పట్టం కట్టాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు:సంక్షేమ సారథి జగనన్నకు మళ్లీ పట్టం కట్టాలని వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం గాలివీడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణం లో జరిగిన పెన్షన్ల పెంపు మరియు నూతన పెన్షన్ల పంపిణీలో ఎంపిపి జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపిపి యదుభూషన్ రెడ్డితో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నా రు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరొకరికి పెన్షన్ ఇచ్చేవారు కాదన్నారు. మహానేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పెన్షన్లు మంజూరు చేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి రూ.250 రూపాయలు పెంచుతూ నేటికి రూ.3 వేలు అందించి మాట నిలబెట్టుకున్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సమయంలో రాష్ట్రంలో 39లక్షల పెన్షన్లకు రూ 400 కోట్లు మాత్రమే అందించేవారని ,సీఎం జగన్ ఇప్పుడు 66.34 లక్షల మందికి పెన్షన్లను ఇస్తున్నారని, నెలకు రూ.1900కోట్లు పెన్షన్లు రూపంలో అందిస్తున్నా రన్నారు. ఏడాదికి పెన్షన్ల రూపంలో రూ. 23,556 కోట్లను, అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల ద్వారా అందించిన మొత్తం రూ. 83,256 కోట్ల రూపాయలన్నారు. గాలివీడు మండలంలో 7500 పెన్షన్లు పంపిణీ అవుతున్నాయని, నెలకు రూ.2.50 కోట్లు, నెలకు రూ.30 కోట్లు మేర పంపిణీ అవుతోందన్నారు.ఈ ప్రభుత్వంలో మేలు జరిగింఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఎస్ ఖాదర్ మోహిద్దీన్,వైస్ ఎంపిపి-2 శ్రీనివాసులు, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, సర్పంచులు మిట్టపల్లె లక్ష్మీదేవమ్మ, దీప్తి, ఉమాపతి రెడ్డి, కేశవ రెడ్డి, ఉమా ప్రభాకర్,జానకి రామాంజులు రెడ్డి, బాబాపకృద్దీన్, దేరంగుల నారాయణ,క్రిష్ణా రెడ్డి,మల్లికార్జున నాయుడు, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, గద్దం చంద్ర ప్రకాష్ రెడ్డి,చిన్న రెడ్డి, అరుణ, పేరం అన్న పూర్ణమ్మ,మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి,మండల జె సి ఎస్ కన్వీనర్ నల్లబత్తుని వెంకట రెడ్డి,వైసీపీ నాయకులు నాగభూషణ నాయుడు, సచివాలయ కన్వీనర్ నిజాముద్దీన్ ,బండి పరశురాం,తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

విశాలాంధ్ర – రాజంపేట :వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో పడిందని, మౌలిక సదుపాయాల కల్పనలో అధమం, పంచాయితీల హక్కుల హననం, రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు లేక యువతకు ఉపాధి లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భౌగోళికంగా పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలం కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరు ప్రతికూలం కారణంగా జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలనా నిర్ణయాలు తీరు కారణంగా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు లేక యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లింపు కారణంగా ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. బడ్జెట్ లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ 1,02,700 కోట్లు కేటాయించి అందు లో 60 వేల కోట్లు పైగా కోత విధించారని, అలాగే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు బడ్జెట్లో 35 వేల కోట్ల రూపాయల కేటాయించి అందులో 18 వేల కోట్ల రూపాయల పైగా కోత విధించారన్నారు. అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులు 1.62 లక్షల కోట్లలో 84 వేల కోట్ల రూపాయల కోతలు విధించిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు మూడు నెలల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి అన్ని వర్గాల ప్రజ లు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షు లు జయప్రకాష్ నారాయణ వర్మ, రైల్వే కోడూరు అసెం బ్లీ కన్వీనర్ గద్దం చంగల్ రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలిపించండి: సలావుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని యాకుబ్ సాబ్ మస్జిద్ దగ్గర ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను, ఒక్క అవకాశం కల్పించాలని తమను గెలిపించాలని కోరారు.

ఏపియన్‌జివో క్యాలెడర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -కడప : కడప లోని రిమ్స్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ ని కలిసివారి చేతులు మీదుగా ,ఏపీ యన్ జి ఓ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి. వెంగల్ రావు ఏ పి యన్ జి వో కడప సిటీ యూనిట్ టేబుల్ క్యాలెండరు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిటీ నాయకులు చిన్నయ్య, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన ముద్దనూరు హైస్కూలు ప్రాంగణంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మంగపట్నం గ్రామానికి చెందిన పలువురికి ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ప్రతిభను గుర్తించేందుకే బాలోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర మరియాపురం సెంట్ జోసెఫ్ హై స్కూల్ నందు విద్యార్థి విద్యార్థులకు బాలయోత్సవం కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్య అక్కడ జరుగుతున్న కార్యక్రమా లను తిలకించారు. అనంతరం వారు మాట్లా డుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలోత్సవం కార్యక్రమం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి గోపాల్ లక్ష్మీరాజలకు తన అభినందనలు తెలియ జేశారు. విద్యార్థి విద్యార్థులకు జానపద నృత్యాలు పాటలు ఏకపాత్ర అభినయం సైన్స్ వేర్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారి ప్రతిభను వెలుగు తీస్తున్నందుకు వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగ ముని రెడ్డి, బాల మల్లారెడ్డి, రాయల్, కరిము ల్లా, రంగనాయకు లు మృత్యుంజయరావు పాల్గొన్నారు.

వాలంటీర్ల తోనే గ్రామాల అభివృద్ధి :ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ: వాలంటీర్లతోనే గ్రామాలలో అభివృద్ధి అని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు చింతల రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా చేరే విధంగా అమలు ఏస్తున్నారన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన 84 పింఛన్లను వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సమీన్ ముత్యాల మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల ఆర్‌బికె చైర్మన్ జయచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షులు నక్కు చంద్రశేఖర్ గుర్రంకొండ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్ ,సుధీర్ రెడ్డి, నాగేంద్ర కుమార్, ఎల్వి రమణ, రాజగోపాల్, రవీనాయక్, నరసింహారెడ్డి, ఎలమంద సుబ్బయ్య, తాసిల్దార్ ఎంపీడీవో అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మండలం కోళ్ల బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు వెలుగు సంస్థ లో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ ద్వారా ఓటు ఎలా వెయ్యాలో ప్రభుత్వ అధికారులు శుక్రవారం పౌరుడి యొక్క హక్కు ఓటు అని దాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ల ద్వారా ఓటు ఎలా వెయ్యాలో వివరించారు. తరువాత ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లను మరియు ఓటు ఎలా లెక్కింపబడుతుందో ఆ ప్రక్రియను డెమో ద్వారా 18 సం పైబడిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు . అనంతరం వెలుగు వృద్ధాశ్రమం లోని వృద్ధులకు కూడా డెమో ద్వారా ఓటు హక్కు గురించి చాల అర్థవంతంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నుండి సహదేవ్ చంద్ర శేఖర్ శ్రీనివాసులు శరత్ కుమార్ రెడ్డివార్డు సౌకర్యాల కార్యదర్శి , హరి ప్రణాళిక కార్యదర్శి, సోము కార్యదర్శి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి , వెలుగు ప్రిన్సిపల్ లీనాకుమారి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యం టిడిపితోనే సాధ్యం: పురం రామ్మూర్తి

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్రంలో ఉన్న బీసీలకు ప్రాధాన్యం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పీలేరు టిడిపి సీనియర్ నేత టిడిపి రాష్ట్ర సాధికార కమిటీ, బీసీ కార్యదర్శి, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు టిడిపి నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి 2024 ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా అన్ని వర్గాల వారు, టీడీపీ -జనసేన సైనికుల పనిచేస్తున్నామని అన్నారు. తమ నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు టిడిపి నేత నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన పలు సభలలో తాము పాల్గొని అన్ని వర్గాలతో పాటు బీసీలకు సముచితస్థానం ప్రాధాన్యం టిడిపి తోనే సాధ్యమని తెలియజేయడమైనదని తెలిపారు. 2024లో రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న, అభివృద్ధి, సంక్షేమం జరగాలన్న, సూపర్ సిక్స్ పథకాలు కొనసాగాలన్న నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఆయన తెలిపారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయం

విశాలాంధ్ర-రామసముద్రం: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తన ధ్యేయమని రామసముద్రం మండల బీసీ నాయకుడు దొడ్డిపల్లి ఆనంద పేర్కొన్నారు శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో దొడ్డిపల్లి ఆనంద జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరిపారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఆనంద మాట్లాడుతూ రామసముద్రం మండలంలో బీసీ కులస్తులు అత్యధికంగా ఉన్నారని ఎవరికీ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటానని తెలిపారు తన పుట్టినరోజులు ఇంత అభిమానం జరిపిన తన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కనగానిగెవన్న ఎంపీటీసీ మూగవాడి రెడ్డప్పమహబూబ్ బాషా డాక్టర్ ప్రకాష్ అంబరీష్ కత్తి వాలెప్ప శివ నారాయణ స్వామి బసప్ప నరసాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పథకాలతో మా కడుపులు కొట్టకండి:జేఏసీ

విశాలాంధ్ర-బి కొత్తకోట: మహిళలందరికీ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ఆటోలు నడుపుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న ఐదు లక్షల మంది ఆటో కార్మికుల కడుపు కొట్టకండని రాష్ట్రంలోని పాలక మరియు ప్రతిపక్ష పార్టీలకు మదనపల్లి డివిజన్ ఆటో వర్కర్స్ యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు విజ్ఞప్తి చేశారు. మదనపల్లె డివిజన్‌లో అన్ని ప్రాంతాలలోని ఆటో కార్మికులను చైతన్య పరచడానికి,జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమంలో భాగంగా,శుక్రవారం ఉదయం బి.కొత్తకోట పట్టణానికి జేఏసి నాయకులు చేరుకుని, స్థానిక దిగు బస్టాండ్, పీటీఎం రోడ్లలోని ఆటో కార్మికులతో సమావేశాలు నిర్వహించి నిరసనకార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటియుసి బి.కొత్తకోట మండల నాయకులు జి.రఘునాథ్ ఎస్.తంబయ్య శెట్టి,ఎస్. ఖాదర్ బాషాలు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. జెఏసి నాయకులు వి.శ్రీరాములు, యస్.రెడ్డి భాషా,ఎం. రెడ్డప్ప, ఎస్.గంగులప్ప తదితరులు ఆటో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. లక్షల కుటుంబాల జీవనోపాధిగా నడుస్తున్న ఆటో రంగాన్ని కుప్పకూల్చి కార్మికులను రోడ్లపాలు చేయడానికి రాజకీయ పార్టీలు పూనుకోవడం తగదని ప్రభుత్వాలను హెచ్చరించారు మదనపల్లి ఏరియా సిపిఐ కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి సిపిఐ నాయకులు తంబయ్య శెట్టి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై కక్ష సాధింపు మానుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చట్ట బద్ధంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం, పాలకులు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమ్మె మూడవ రోజుకు చేరుకుంది.సీపీఐ, ఏఐటీయూసీ, జనసేన, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్జె వెంకటేష్,రాటకొండ మదుబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ మాట్లాడుతూప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని,సమాన పనికి సమాన వేతనం ఇస్తానని చెప్పిన మాట నేటికీ అమలు చేయకుండా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలు యదావిధిగా వర్తింప చేయాలని, మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, మస్తాన్ ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవా, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముభారక్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగరాజు, పృథ్వీ రాజ్, వరప్రసాద్, వాసు గోపాల్, ఇంద్రాణి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమం బంద్: చింతల

విశాలాంధ్ర-వాల్మీకిపురం:-టిడిపి అధికారం లోకి వస్తే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాన్ని నిలిపివేత కార్యక్రమం జరుగుతుందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి ఇప్పటివరకు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు పేదల కోసం రూపొందించి అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే వాలంటరీ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ తక్షణం రద్దు చేస్తామని వారు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. వాలంటరీలు అందిస్తున్న సేవలు ఆదర్శవంతమని కొనియాడారు. అహర్నిశలు ప్రజాసంక్షేమం కోరేది వైకాపా ప్రభుత్వమేనని ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికల్లో మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వస్తే సంక్షోభం తప్ప సంక్షేమం ఉండదని తెలిపారు. ఆర్.బి.కె చైర్మన్ నీళ్లు భాస్కర్ ఉప సర్పంచ్ బిద్దలకేశవరెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్లు మాట్లాడుతూ తెదేపా నేత కిషోర్ కుమార్ రెడ్డి ఉత్తర ప్రగల్బాలు చేస్తున్నారని ఎన్నికలు వస్తేనే కనబడతాడని అందుబాటులో ఉండి అన్నివేళలా సహాయం చేస్తున్న చింతల రామచంద్రారెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మండ లంలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నిర్మల, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు చింతల ఆనంద రెడ్డిమండలం లోని సర్పంచులు, ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్, వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైకాపా నాయకులు, వాలంటరీలు, గృహ సారధులు పాల్గొన్నారు.

మంచి నీటికి ప్రాధాన్యం

విశాలాంధ్ర-పీలేరు:- మంచి నీటికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పీలేరు సర్పంచ్ జీనత్ షఫీ తెలిపారు.కొత్తపల్లి చెరువు కట్ట కింద సంపు దగ్గర కొత్త బోరుకు మోటర్ ను వేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటితో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యగా నీటిదాహార్తిని తీర్చేందుకు సన్నాహాలుచేపట్టినట్లు సర్పంచ్ జినత్ షఫీ తెలిపారు.అదే విధంగా తిరుపతి రోడ్డు నాయి బ్రాహ్మణ కాలనీ లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజతో మొదలుపెట్టిన పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ 95 మీటర్లు ఎంపీ నిధులతో మరియు 35 మీటర్లు పంచాయతీ నిధులతో సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పి ఆర్ ఓ ఉదయ్ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రదీప్ వార్డ్ మెంబర్స్ ఏ ఎస్ హబీబ్ షాజహాన్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చింతల

విశాలాంధ్ర-గుర్రంకొండ: విశాలాంధ్ర 2024 క్యాలెండర్ను పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం మండల పరిషత్ ఆవరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో నిజానికి నిర్భయంగా ప్రచురించే వార్తాపత్రికలలో విశాలాంధ్ర పత్రిక ప్రముఖ పాత్ర వహిస్తున్నదని కార్మికులకు కర్షకులకు బడుగు బలహీనా వర్గాలకు వెంట న ఉండే ఏకైక పత్రిక విశాలాంధ్ర పత్రిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక చైర్మన్ జయచంద్రారెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితులు

యోగేంద్ర జడ్పిటిసి సమీన్ ముక్తియార్ సుధీర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నక్కు చంద్రశేఖర్, సర్పంచ్ మస్తాన్ రెడ్డి, జమీన్ అలీ ఖాన్ ,ప్రకాష్ రెడ్డి, రెడ్డమ్మ కొండ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ రవి నాయక్, ఎంపీటీసీ రాజగోపాల్ ఇండ్ల శివ, పాల్గొన్నారు.

వైసీపీకి పాడే కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం - లక్షల కోట్ల సంపదను కాలదన్నాడు
పాలన చేతగాని ముఖ్యమంత్రి మనకొద్దు :చమర్తి

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని వైసిపి ప్రభుత్వానికి పాడెకట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చెమ్మర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమ్మెల్యేలను ఎన్నడూ లేని విధంగా బదిలీలు చేపడుతుందని ఒక నియోజకవర్గంలోని చెత్తని ఇంకో నియోజకవర్గంలోనికి తీసుకొచ్చినంత మాత్రాన సుగంధ భరితం కాదని, వ్యతిరేకత ఉండేది నీకు,నీ ప్రభుత్వానికి ఉందని రాష్ట్రంలోని ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తారని అన్నారు. గతంలో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగనవాడి కార్యకర్తలు గత 25 రోజులుగా రోడ్లపైకి వచ్చి ధర్నాలు నిరసనలు తెలియజేస్తుంటే మరొక పక్క పరిశుద్ధ కార్మికులు గత పది రోజులుగా నిరసన బాటపట్టారని ఇప్పటివరకు ప్రభుత్వం వారిని చర్చలకు కూడా పిలవకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఎంపీలకు, కనీసం ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం లేకుంటే ప్రజలకు, మామేకమయ్య అవకాశం ఎక్కడినుండి వస్తుంది అన్నారు. ఎప్పుడైతే సీఎం అయ్యాడో అప్పటినుంచి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయని ప్రజా జీవితం అస్తవ్యస్తం అయిందన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకు వెళితే సంక్షేమ పథకాల వల్ల మీ జీవితాలు ఏమైనా మారాయా అని అడిగితే పైనుంచి బటన్ నొక్కి పది రూపాయలు ఇస్తుంటే కింద నుంచి 100 రూపాయలు లాక్కుంటున్నారని, అలాగే నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచేశారని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్రాన్ని బాగు చేయాలంటే కేవలం నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాల నాయకులు నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు క్యూ కడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రామ్మోహన్, రుద్రరాజు ప్రసాదరాజు, వెంకటరమణ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సి సుబ్బారాము,మండల తెలుగు యువత మాలేపాటి సురేష్ నాయుడు,రియాజ్ భాష, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే, ఆర్డీఓ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, బద్వేల్ ఆర్డీఓ ఆవుల వెంకటరమణతో కలిసి తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. గతంలో తహసీల్దార్ కార్యాలయాన్ని మరమ్మత్తు పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండే విధంగా విశ్రాంతి గదులు, సిబ్బందికి విరివిగా రూములు విశాలమైన వాతావరణంలో కొంత నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టి శుక్రవారం ఎమ్మెల్యే చేతులమీదుగా ఆర్డీఓ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారా యణరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తహసీల్దార్ సువర్ణదేవి, డిప్యూటీ తహసీల్దార్ జాన్సన్, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి,రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

పింఛన్‌ల పెంపుతో ప్రజల్లో ఆనందం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొండాపురం: ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను 3000ల రూపాయలు పెంచడం జరిగిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా కొండాపురంలో గ్రామసచివాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశం నందు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా ఆయన పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ భారతి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, లింగేశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివారెడ్డి, పెద్దిరెడ్డి రామాంజుల్‌రెడ్డి పాల్గొన్నారు.

జోన్-4 పరిధిలో కౌన్సెలింగ్

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో సీనియర్ అసిస్టెం ట్ క్యాడర్లకు కౌన్సెలింగ్ జరిగింది. ఈ కౌన్సెలింగ్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి ఆధ్వర్యంలో ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ(రీజనల్) కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగింది. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి శుక్రవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. 40 మంది జూనియర్ అసిస్టెంట్ లకు గాను32మంది పదోన్నతి పై సీనియర్ అసిస్టెంట్ లుగా కౌన్సెలింగ్ లో పదోన్నతి పొందారన్నారు. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి మొదటగా గ్రీవెన్స్ కి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సెలింగ్ మొదలు పెట్టారు. ఈ కౌన్సిలింగ్ రీజినల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపా రు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ లు గోపాల్ రెడ్డి, వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్లు వై.అటావుళ్ళ, బత్తినయ్య , వనిషా, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈశ్వరిదేవికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మనువరాలు అయిన జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి ఆరాధన గురుపూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సుప్రభాతసేవలు, అభిషేకాలు, కుంకుమార్చ నలు, గ్రామోత్సవం ఆలయ కార్యనిర్వాహకులు అధికారి జగన్మోహన్ మఠాధిపతులు శ్రీ వీరశివకుమార్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిం చారు. అందులో భాగంగానే శుక్రవారం మార్గశిర బహుళ నవరి సజీవసమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినము కావడంలో అమ్మవారికి ప్రభుత్వ లాంఛనాలతో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం డైరెక్టర్ పావులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కక్కయ్యస్వామి వారి మఠం నుండి విరాట్ భవనం స్వామి పురవీధుల నుండి మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో అంగ రంగ వైభవంగా పట్టు వస్త్రాలను మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి కలిసి అమ్మవారికి పట్టువస్త్రాల ను అంద చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గారి మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఈశ్వరి దేవి భక్తులు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో వేదపండి తులు మధ్య అమ్మవారికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు చీరసారెతో అందచేసి తమ భక్తినిచాటుకున్నారు.

చట్టానికి లోబడి పనిచేయండి : టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వ అధికారులు చట్టానికి లోబడి, ప్రజాస్వామ్యానికి కట్టుబడి పనిచేయాలని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎన్నికల అధికారిగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్ డబుల్ ఓట్లు తొలగించక పోవడం వల్ల తాను ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం మూలంగా ఎంక్వైరి చేసిన ఎన్నికల కమీషనర్ డిప్యూటి కలెక్టర్ రామ్మోహన్‌కు సస్పెండ్ చేసిందని, అధికారులు ఎవరయిన చట్టానికి కట్టుబడి ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయని పక్షంలో ఎన్నికల కమీషన్ ఆగ్రహానికి గురికావాల్సి ఉందన్నారు. ప్రొద్దుటూరులో పోలీసులు తెలుగుదేశం పార్టీ వారిపై ఎలాంటి కేసులు లేకపోయిన ట్రబుల్ మ్యాంగ్లర్స్ అంటూ స్టేషన్‌కు పిలిపించడం, కొట్టడం చేస్తున్నవాటిని గూగుల్ టెక్ ద్వారా ఫోటోలు తీసుకున్నామని, వాటిని కూడ ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకువెళ్లడం పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. టూటౌన్ సీఐ ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ అధికారిగా వ్యవహారాలు నడుపుతున్నారని, ఆయన చేస్తున్న అవినీతి వ్యవహారంపై డీజీపీకి ఫిర్యాదు చేస్తానని, అలాగే ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలో ఆ సీఐపై వేటు పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైన ప్రొద్దుటూరులో ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులు తమ విధులను నిర్వర్తిస్తే బాగుంటుందని, లేదంటే ఎన్నికల కమీషన్ వేటుకు బలి కాక తప్పదని హెచ్చరించారు.

అధ్వానంగా రోడ్లు, కాలువలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని 22వ డివిజన్లో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లావణ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు. ప్రజల వద్ద నుండి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. అధికారులు 22వ డివిజన్లో పర్యటించి సమస్యలు పరిష్కారం కొరకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిటీ జనరల్ సెక్రెటరీ లోకేశ్వరి, సిటీ మహిళా జనరల్ సెక్రెటరీ సులోచన, సిటీ మహిళా సెక్రెటరీ వెంకటసుబ్బమ్మ, సిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ వెంకటసుబ్బమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి రూ.25లక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం రామాపురం గ్రామంలో చర్చి నిర్మాణానికి ఎంపి నిధుల నుండి రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీ నిధుల ద్వారా మంజూరైన లెటర్‌ను చర్చి సంఘ సభ్యులకు స్వయంగా ఎంపీ అవినాష్‌రెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా చర్చి సంఘం సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రాప్తం యాకోబు కుమారుడు కళ్యాణ్‌కుమార్-పవిత్రల వివాహ వేడుకలలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితర నాయకులు వివాహ వేడుకలలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీల ఆవిష్కరణ

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో డైరీల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుండి విశ్రాంతి ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆ సౌకర్యం పెన్షన్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని పెన్సిల్దారులందరూ లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు ఫోటోలు ఆధార్ కార్డులు ఆధార్ కార్డుకు లింక్ అయినా సెల్ నెంబరు అకౌంట్ నెంబరు తప్పక తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28 మాత్రమే ఉంటుందని తప్పక విశ్రాంతి ఉద్యోగులం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరీలు విశ్రాంతి ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జీవోలు విషయాలతో కూడిన సమాచారం అందులో ఉంటుందని డైరీలు వల్ల ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం బద్వేల్ యూనిట్ కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న అసోసియేట్ ప్రెసిడెంట్ పుల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య ఉపాధ్యక్షులు రామసుబ్బారెడ్డి ప్రసాదు సుబ్బరాయుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అందమైన చేతిరాతకు అవార్డుల ప్రధానం

విశాలాంధ్ర–కాశినాయన: మారుతున్న కాలానికి అను గుణం గా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరం కనుక కాశినాయన మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పిట్టిగుంట నందు విద్యార్థిని విద్యార్థులకు చేతి రాతపై శిక్షణ ఇచ్చి విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి అందమైన చేతిరాత గల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.చేతిరాత విద్యార్థి యొక్క తలరాతలను మారుస్తుం దని పాఠశాల ప్రధానోపాధ్యా యులు విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వివి నారాయణ రమణారెడ్డి, నారాయణరెడ్డి అరుణ చేతిరాత నిపుణులు మల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పోస్టల్ సేవలందించాలి

విశాలాంధ్ర–కడప రూరల్ : ప్రతి కుటుం బాని కి పోస్ట ల్ సేవలం దించాలని ఏఎస్పీ ఎన్.రెడ్డి బాషా సూచించారు. శుక్రవారం నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఏపీ పోస్టల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తపాలా ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేయాలని ఉద్బోధించారు. ప్రజలందరికీ తపాలాఫీసులో అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి కోసం తపాల శాఖ విశేష సేవలు అందిస్తున్నదని ఆయన తెలిపారు. తపాలా ఉద్యోగులు చక్కటి క్యాలెండర్‌ను రూపొందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పోస్టల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జడ కొండయ్య, కార్యవర్గ సభ్యులు అరుణ, డివిజనల్ ప్రెసిడెంట్ ఎం.వెంకట సుబ్బయ్య, ప్రసన్న కుమారి, రాంబాబు, శశి కుమార్, నరసింహారెడ్డి, లతీఫ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

దేశంలోనే సురభి నాటకానికి ప్రత్యేక గుర్తింపు: ఓఎస్డీ

విశాలాంధ్ర–పులివెందుల: దేశంలోనే సురభి నాటకానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటుచే ఓ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులపై ఆయన పిడి యదు భూషణ్ రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం చేపట్టే ఉపాధి పనులు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చక్రాయపేట సురభి నాటకానికి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉందని అలాంటి కళారూ పాన్ని పట్టణంలోని రాణి తోపు(ఫారెస్ట్ రివర్ ఫ్రంట్) లో ఈనెల 13 నుంచి 18 వరకు ప్రదర్శించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కళారూపాలకు ఆదరణ తగ్గినా కళారాధకుల హృదయాల్లో వీటికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నేటి తరానికి సురభి నాటక రంగం గురించి పెద్దగా తెలియకపోవచ్చు అన్నారు. విద్యార్థులు, నేటి యువత సురభి నాటక ప్రదర్శనలను తిలకించి నాటి వైభవం గురించి తెలుసుకోవచ్చన్నారు. కళారూపాలకు ఆదరణ తగ్గుతున్న క్రమంలో కళాకారులను ప్రోత్సహించే నేపథ్యంలో వీటిని ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పంగనామాలతో మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర–కడప రూరల్: మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించకపోగా కార్మికులను రెచ్చగొట్టే విధంగా పోటీ కార్మికులతో పనులు చేయించ డానికి నిరసిస్తూ శుక్రవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో పంగనామాలతో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయని... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వని మున్సిపల్ కార్మికుల సమ్మెను పట్టించుకోని... జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గోవిందా... అంటూ వినూత్న పద్ధతిలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా, ఏఐటీయూసీ నగర కార్యదర్శి మద్దిలేటి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు,తారక రామారావు లు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని , ఇంజనీరింగ్ సెక్షన్ లో ప్రధానంగా వాటర్ వర్క్స్ ఎలక్ట్రికల్ కార్మికులు చెత్త ట్రాక్టర్లపై పనిచేస్తున్న డ్రైవర్లు క్లాప్ డ్రైవర్లు కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం ఇవ్వాలని,సీయల్స్, క్యాజువల్ అమలు చేయాలని కోరారు. సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించ కుండా రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం మూలంగానే సమ్మెకు వెళ్లారని దీనికి ప్రభుత్వమే ప్రధాన కారణమని ప్రజలు అనారోగ్యానికి గురైతే దానికి బాధ్యత ప్రభుత్వం వహించవలసి వస్తుం దన్నారు. మున్సిపల్ కార్మికుల 21 డిమాండ్స్ పరిష్కరిం చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాల జేఏసీ కోరగా అందులో కేవలం డ్రైవర్స్ అండర్ గ్రౌండ్ వర్కర్స్ మలేరియా వర్కర్స్ కు మెడికల్ అలవెన్స్ వర్తింపజేస్తామని, పర్మినెంట్ చేయమని, జీతాల పెంచమని ప్రభుత్వం మొండి వైఖరి వ్యవహారం చడంతో తప్పనిసరి పరిస్థితులలో కార్మికుల చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గున్నా గోవిందు,కంచుపాటి జాన్, కలవాయ్ ఈశ్వరయ్య, చంద్ర, వెంకటాద్రి, మేలింగి రాజశేఖర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం: బత్యాల

విశాలాంధ్ర–రాజంపేట : రాజంపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి చేసిన అభివృద్ధిపై ఎప్పుడైనా ఓపెన్ డిబేట్ కు సిద్ధమని మేడా మల్లి ఖార్జున రెడ్డికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి బత్యాల చెంగల రాయుడు సవాల్ విసిరారు. గురువారం మేడ మల్లిఖార్జున రెడ్డి బత్యాలపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ బత్యాల చెంగలరాయుడు శుక్రవారం తన పార్టీ కార్యాల యంలో పాత్రికేయుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ మల్లికార్జున రెడ్డి వ్యక్తిగతంగా సౌమ్యుడని, అందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. తాను మేడాను వ్యక్తిగతంగా విమర్శించలేదని, తమ అధినేత ఇష్టానుసారం టీడీపీలోకి వస్తే ఆహ్వానిస్తామని చెప్పినట్లు వివరించారు. తనను వలస పక్షి అని సంబోధించడం సభ్యత కాదని, తాను రాజంపేటలో ఇల్లు కొనుగోలు చేసి కాపురం ఉంటున్నానని గుర్తు చేశారు. మరి రాజంపేట ఎమ్మెల్యేగా గెలిచిన మేడా మల్లిఖార్జున రెడ్డి తిరుపతిలో ఉంటూ రాజంపేటకు వలస పక్షిలా వచ్చి వెళుతూ తమ లాంటి వారిని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. రాజంపేటను కాదని రాయ చోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించినప్పుడు మేడా తన పదవికి రాజీనామా చేసి ఉంటే చరిత్రలో హీరోగా నిలిచి పోయే వాడని అన్నారు. మేడా వలన తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఎప్పటి లోపల పూర్తి చేస్తావని, చేతగానితనం వల్ల మదనపల్లి కు తరలి వెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు ఎప్పుడు తీసుకొస్తావని, పింఛా డ్యామ్ ఎప్పటి లోపల పూర్తి చేస్తావని పాత్రికేయుల సమావేశంలో మేడా పై ఫైర్ అయ్యారు. వ్యక్తిగత విమర్శ లకు తాను దూరమని, ఈ నాలుగున్నరేళ్లలో రాజంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై డిబేట్ పెట్టుకుంటే సాక్ష్యాలతో సహ నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

బిసిల నిజమైన నేస్తం కాంగ్రెస్సే: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లె: బిసిల పట్ల చిత్తశుద్ధి, నిజమైన నేస్తం కాంగ్రెస్సే అని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్పష్టంచేశారు. పోరుమామిళ్లకు చెందిన ముస్లిం నాయకులు శు క్రవారం వేంపల్లెలో తులసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో బిసిలకు విద్య, ఉద్యోగాలలో 25శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు.ఆ మేరకు 1970 జులై 23వ తేదీన 1793 జీవో జారీచేసిం దన్నారు. అప్పటికి బిజెపి, టిడిపి, వైసిపి, జనసేనపార్టీలు పుట్టలేదన్నారు. చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్‌లు రాజకీయాల్లోకి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన జీవో వల్ల లక్షలాది మంది బిసిలు ఉద్యోగాలు పొందారని తులసిరెడ్డి వెల్లడించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పెద్దపీట వేసిందన్నారు. నేడు టిడిపి, వైసీపీ జనసేనపార్టీలు బిసిలపై మొసలి కన్నీరు కారుస్తు న్నాయని ఆయన విమర్శిం చారు. వైసీపీ ప్రభుత్వం చెప్పు కుంటున్న బిసిల సాధికారి తపై పీసీసీ మీడియా చైర్మన్ ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ బిసిల పట్ల వైకాపా టిడిపిలది కపట ప్రేమ,మొసలి కన్నీరు మాత్రమేనన్నారు. బిసిల నిజ నేస్తం ఒక్క కాంగ్రెస్ మాత్రమే. అన్నారు. బిసి కు విద్య,ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 1970 లోనే జీఓ 1793 ను జారీ చేసింది బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 2008 లోనే బిసి లకు ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.లి 1968 లో బిసి కమీషన్ ను,1974 లో బిసి కార్పొరేషన్ ను,1975 లో బిసి డైరెక్టరేట్ ను కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని తెలిఆరు. జ్యోతిరావు పూలే జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికార పూర్వకంగా నిర్వహించాలని. జీఓ జారీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. బిసిల రాజకీయ,సామాజిక,ఆర్థిక సాధికారత కోసం కృషి చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తులసిరెడ్డి పేర్కొన్నారు.

బద్వేల్ జంటహత్యలపై ప్రభుత్వ పెద్దలు స్పందించాలి

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: జనం చూస్తుండగానే బద్వేలు పట్టణం నడిరోడ్డుపై అమానుష జంటహత్యా ఘటనను ఎ.పి వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం తీవ్రంగా ఖండించారు.ఈ ఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పోలీసు ఉన్న తాధికారులచే విచారణ జరిపి హంత కులను అందుకు సహకరించినవారిని అదుపులోకి తీసుకుని శాంతిభద్రతలను కాపాడాలని ఆయనన్నారు.స్థానిక అ న్నా రెడ్డి కాంప్లెక్స్ సమావేశ మం దిరంలో జిల్లా ముఖ్యనాయకులతో ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ వడ్డెర్లు ఇప్పటికైనా మేలుకుని ఐక్యంగా ఉద్యమించాల న్నా రు. నిన్నటివరకూ దౌర్జన్యాలూ దాడులే జరిగాయి అనుకుంటే గురు వారం జాతి మొత్తం ఉలిక్కిపడేలా బద్వేలులో ఇద్దరు అన్నదమ్ములను కన్నతండ్రి చూస్తూండగానే అల్లరి మూకలు నడిరోడ్డుపై కత్తులతో పొడిచి బండ రాళ్లతో బాది చంపారన్నారు.ఈ సమా వేశంలో తెలుగుదేశం రాయ చోటి మం డల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు. శ్రీనివాసులు వడ్డెర సాధికార నియోజ కవర్గ అధ్యక్షుడు కుర్రపోతుల శివరాం, తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లా హాకీ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర–రాయచోటి: అన్నమయ్య జిల్లా జూనియర్ హాకీ బాలుర జట్టు ఎంపికలు ఈ నెల 7 వ తేదీన (ఆదివారం) మదనపల్లె పట్టణం బిటి కళాశాల హాకీ గ్రౌండ్ లో నిర్వహించ నున్నట్లు హాకీ సంఘం కార్యదర్శి శివ ప్రసాద్, గౌరవ సలహాదారు జలజ చల్లగుండ్ల తెలిపారు. ఎంపిక లో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2005 తరువాత పుట్టి ఉండాలి. జిల్లా జట్టు కి ఎంపికైన వారు ఈ నెల 9 వ తేదీ నుండి తిరుపతి లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటా రన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 6 న ఉదయం 9. గంటలకు వయసు ధృవీకరణ పత్రం తో హాజరు కావాల న్నారు. వివరాలకు 9880092188 నంబరు లో సంప్రదించాలని కోరారు.

పాలకొండరాయుడుని కలిసిన గడికోట ద్వారకనాథ్ రెడ్డి

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమ క్షంలో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వార కనాథ్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొం డ్రాయుడును కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మాజీ జెడ్పీ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం ను కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థి తులపై చర్చించారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.